ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -77 పేజీలు - 08 వెల - 06/-

ఆదివారం 29 జూన్ 2025

# పట్టణాలకు మహర్దశ

- అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులు
- రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు ఆహ్వానం
- వీలైనంత త్వరగా లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు





అమరావతి, **జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)** అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు తెలిపారు.వారంలో రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్, పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. నెల్లూరు, రాజమండ్రి ప్లాంట్లకు టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ఎ÷-లాంట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఆధునిక యంత్రాల కొనుగోలుకు రూ.225 కోట్లు కేటాయించామని తెలిపారు. వీలైనంత త్వరగా లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మున్సిపల్ శాఖలో అనేక అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించామని మంత్రి నారాయణ వెల్లడించారు. మిగతాది 2లో...

# అంతరిక్షంలో ‘భారత్ మాతా కీ జై’..




- శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా
- శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ
- భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని
- అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా

**జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా ‘భారత్ మాతా కీ జై’ అని నినదించారుమిగతాది 2లో...




## ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే

2లో

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై చంద్రబాబు సమీక్ష
- ఎన్నికల వేళ సూపర్ సిక్స్ హామీలు
- హామీల అమలుకు కసరత్తులు చేస్తున్న కూటమి ప్రభుత్వం

# కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

- 2029లో నియోజకవర్గాల పునర్విభజన
- జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే
- పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
- పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,, **జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. మిగతాది 2లో...




## ‘రా’ కొత్త చీఫ్ గా పరాగ్‌జైన్

2లో

- ప్రస్తుత చీఫ్ రవి సిన్హా స్థానంలో బాధ్యతలు
- రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న జైన్
- ఇంటెలిజెన్స్ వర్గాల్లో ‘సూపర్ స్లూత్’గా గుర్తింపు
- ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన వైనం
- జైన్ 1989 పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి

# బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

- బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు
- రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు
- నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్ -జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం
- ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం




2లో




# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

- ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
- జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్

గద్వాల,**జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టలకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు.శనివారం జూరాల ప్రాజెక్టని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మిగతాది 2లో...

# టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్ దాడి

- కేటీఆర్‌పై ప్రసారమైన కథనానికి నిరసన
- ఫర్నిచర్, కార్లపై రాళ్లు, ఓ ఉద్యోగికి గాయాలు




**హైదరాబాద్, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
హైదరాబాద్, ఫిలింనగర్‌లో ఉన్న మహా టీవీ కార్యాలయంపై బీఆర్ఎసవీ కార్యకర్తలు శనివారం దాడి చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్‌పై ప్రసారం చేసిన కథనానికి నిరసనగా రాళ్లు, కర్రలతో దాడి చేశారు. సుమారు 20 మంది కార్యకర్తలు కార్యాలయంలోని సామగ్రి, బయట ఉన్న కార్లు ధ్వంసం చేశారు. మిగతాది 2లో...

# ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ విద్యుత్ ఆధారిత ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి**
రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్ధత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం**
"బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,536 బస్సులు అవసరం**
కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

**ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా**
రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు**
ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే**
మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

# కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)
దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమిషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రేన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్న÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

----

# డ్రోన్ టెక్నాలజీపై రైతులకు అవగాహన కల్పించాలి

## : మంత్రి టీజీ భరత్



**జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీని విరివిగా వినియోగించుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో వాడి, వేడిగా కొనసాగింది. సమావేశంలో ప్రధానంగా వ్యవసాయం, వైద్యం, విద్యా ఇతర రంగాలపై నిర్వహించారు. మొదట వ్యవసాయంపై సమీక్ష నిర్వహించగా సభ్యులు వాడివేడిగా ప్రశ్నలు కురిపించారు. ఈ సమావేశంలో మంత్రి టీజీ భరత్ తో పాటు కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.వ్యవసాయం పై జరిగిన చర్చలో భాగంగా డ్రోన్ల మంజూరుకు సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 35 కాగా, ఇందులో 17 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించగా, మిగిలిన రైతు గ్రూపులను కూడా త్వరితగతిన ఏర్పాటు చేసి లక్ష్యాన్ని సాధించాలని మంత్రి జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. డ్రోన్ స్ప్రేయర్ ల వల్ల కలిగే ప్రయోజనాలు, లబ్ది గురించి మండల వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..

(మొదటి పేజీ తరువాయి)
.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని కొనియాడారు. "మీరు మిషన్ కోసం భౌతికంగా దేశానికి దూరంగా ఉన్నప్పటికీ, 140 కోట్ల మంది భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ ఈ చారిత్రక యాత్ర ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఇది మన దేశ మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు మొదటి అడుగు వంటిది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే భారత విద్యార్థుల ఆకాంక్షలకు మీ విజయం మరింత బలాన్నిస్తుంది" అని శుక్లాను ఉద్దేశించి ప్రధాని అన్నారు. ఈ ప్రయాణం వికసిత భారత్ లక్ష్యానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రధాని ప్రశంసలకు శుభాంశు శుక్లా వినమ్రంగా స్పందించారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, యావత్ భారతదేశం సాధించిన సమష్టి విజయమని అన్నారు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణంగా ఉంది. ఇక్కడి నుంచి మన దేశాన్ని మొదటిసారి చూసినప్పుడు, మ్యాప్‌లో చూసిన దానికంటే ఎంతో పెద్దదిగా, మహోన్నతంగా కనిపించింది. ఈ భూమి అంతా ఒకే ఇల్లు, మనమంతా ఒకే కుటుంబం అనే భావన కలుగుతోంది. ఇక్కడి నుంచి చూస్తే దేశాల మధ్య సరిహద్దులు, విభజన రేఖలు కనిపించవు, అంతా ఏకత్వమే కనిపిస్తుంది" అని తన అనుభూతిని పంచుకున్నారు.అమెరికాకు చెందిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వాయుసేనకు చెందిన శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లారు. ఆయనతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నీవ్స్కీ, హంగేరీకి చెందిన టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

# పట్టణాలకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)
ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారాయణ తెలిపారు. టిడ్కో ఇళ్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 2014 నుంచి 2019 మధ్య కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులను తీసుకువచ్చామని వెల్లడించారు మంత్రి నారాయణ. రూ.5800 కోట్లు నిధులు, రూ.3000 కోట్ల స్వచ్ఛభారత్ నిధులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిందని మంత్రి నారాయణ గుర్తుచేశారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిధులు నిలిచిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులను పరిష్కరించి కేంద్రప్రభుత్వం నుంచి మళ్లీ నిధులు తీసుకువస్తున్నామని వివరించారు. అమృత్ స్కీమ్ ద్వారా తాగునీరు పైప్‌లైన్ పనుల కోసం నిన్ననే టెండర్లు పిలిచామని స్పష్టం చేశారు. ఈ పనులు పూర్తయితే 85 శాతం ప్రతి ఇంటికీ నేరుగా నదులు, కాలువల ద్వారా నీరు అందుతోందని అన్నారు. ంఎఏ నుంచి రూ.5350 కోట్లకు సంబంధించిన పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు మంత్రి నారాయణ. యా నిధులకు రాష్ట్ర వాటా ఇచ్చేలా ఆర్థిక శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని మంత్రి నారాయణ తెలిపారు. శుద్ధి చేసిన నీటిని డ్రైన్లలోకి వదిలేలా 2029లోగా వందశాతం ÷ఖలు నిర్మిస్తామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం వదిలేసిన లెగసీ వేస్ట్‌ను అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామని చెప్పుకొచ్చారు. 2014 నుంచి 2019 మధ్యలో 10 వేస్ట్ టు ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖపట్నం ప్లాంట్‌లలో 2800 టన్నుల చెత్త నుంచి విద్యుత్ తయారు చేస్తున్నారని మంత్రి నారాయణ చెప్పారు. నెల్లూరు, రాజమండ్రిప్లాంట్‌లకు టెండర్లు పూర్తి అయ్యాయని మంత్రి నారాయణ వెల్లడించారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతిలో ఎ÷-లాంట్‌ల ఏర్పాటుకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. ఈ ఎ÷-లాంట్‌లు పూర్తయితే 7500 టన్నుల చెత్తని ప్రతిరోజూ విద్యుత్ తయారీకి పంపిస్తున్నామని తెలిపారు. మిగిలిన 500 టన్నుల చెత్తను వివిధ రూపాల్లో సేకరిస్తామని చెప్పారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ కోసం కంపాక్టర్లు, స్వీపింగ్ మెషీన్ల కొనుగోలు కోసం రూ.225 కోట్లు కేటాయించామని ప్రకటించారు. అవుట్ సోర్సింగ్ కార్మికుల సమ్మెపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 2014-19 మధ్య కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. రూ.5,800 కోట్ల ఏఐబీ నిధులు, రూ.300 కోట్ల స్వచ్ఛభారత్ నిధులకు ఆమోదం వచ్చిందని వెల్లడించారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిధులు నిలిచిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కరించి మళ్లీ నిధులు తీసుకొస్తున్నామన్నారు. అమృత్ స్కీమ్ ద్వారా తాగునీటి పైప్‌లైన్ పనుల కోసం నిన్న టెండర్లు పిలిచామని తెలిపారు.

# బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

హైదరాబాద్,**జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేఏషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులగా ఉన్నారు.

# 'రా' కొత్త చీఫ్ గా పరాగ్‌జైన్

**జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) నూతన అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. జూలై 1 నుంచి పరాగ్ జైన్ రెండేళ్ల పాటు ఈ కీలక బాధ్యతలను నిర్వర్తిస్తారు.1989 బ్యాచ్‌కు చెందిన పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్, గతంలో పంజాబ్ డీజీపీగా కూడా సేవలు అందించారు. 2021 జనవరి 1న ఆయన డీజీపీ హోదా పొందారు. ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ జూన్ 2న ఆమోదముద్ర వేసింది.
గూఢచార వర్గాల్లో పరాగ్ జైన్‌కు 'సూపర్ స్లూత్' అనే పేరుంది. మానవ మేధస్సు (హ్యూమింట్), సాంకేతిక మేధస్సును (టెక్ఇంట్) సమర్థవంతంగా మిళితం చేసి క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో ఆయన దిట్ట అని అధికారులు చెబుతుంటారు. ఈ నైపుణ్యమే అత్యున్నత స్థాయి ఆపరేషన్లకు కీలకంగా నిలుస్తుందని వారు వివరిస్తున్నారు.ఇటీవల పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై కచ్చితమైన దాడులు చేసేందుకు ఆయన బృందం అందించిన ఇంటెలిజెన్స్ సమాచారం భారత బలగాలకు ఎంతగానో ఉపయోగపడింది.వీటితో పాటు, జమ్మూ కాశ్మీర్‌లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం కూడా పరాగ్ జైన్‌ను ఈ పదవికి ఎంపిక చేయడంలో దోహదపడింది. గతంలో ఆయన కెనడా, శ్రీలంక వంటి దేశాల్లోనూ భారత ప్రతినిధిగా దౌత్యపరమైన సేవలు అందించారు.

# టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్ దాడి

(మొదటి పేజీ తరువాయి)
దాడిలో ఓ ఉద్యోగికి గాయాలయ్యాయి. దాడి సంగతి తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం తదితరులు ఆ కార్యాలయాన్ని సందర్శించి దాడిని ఖండించారు.
మహాటీవీ ఫిర్యాదు మేరకు బీఆర్ఎసవీ నేత గెల్లు శ్రీనివాస్‌తోపాటు ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, కేసీఆర్‌పై తప్పుడు వార్తలు ప్రసారం చేశారని పేర్కొంటూ మహా టీవీకి బీఆర్ఎస్ లీగల్ నోటీసులు పంపింది. మహాటీవీ విధానం మార్చుకోకపోతే పరువు నష్టం దావా, క్రిమినల్ డెఫమేషన్ చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్టు కేటీఆర్ పేర్కొన్నారు.

# మాపై పని ఒత్తిడి తగ్గించండి

# విధి నిర్వహణలో భేద భావం చూపకండి

## పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ







**అనంతపురం, ప్రతినిధి జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ ) :** కూటమి ప్రభుత్వంలో పని ఒత్తిడి అధికమవుతుందని పని ఒత్తిడి తగ్గించాలంటూ పంచాయతీల్లో పని చేసే పంచాయతీ కార్యదర్శులు నిరసన ర్యాలీ చేపట్టారు. పంచాయితీ రాజ్ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అంటూర్యాలీలో నినాదాలు చేశారు. శనివారం పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రతిరోజు ఆరు గంటలకు పంచాయతీలో పనిచేసే పారిశుధ్య కార్మికులు చేపట్టే చెత్త సేకరణలో పాల్గొనాలని అదే సమయంలో లైవ్ లొకేషన్ తో పాటు వీడియో కాల్ చేయాలని, వీడియోలు తీసి పంపాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. ప్రతిరోజు సాయంకాలం ఐదు గంటల అనంతరం వీడియో కాన్ఫిడెన్స్ లు, సమావేశాలు ఎక్కువగా నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మండల పంచాయతీ కార్యదర్శులు పిల్లలను పాఠశాలలకు, కళాశాలలకు క్యారియర్లు పెట్టి పంపే కుటుంబ బాధ్యతలు ఉంటాయని ఏ విధంగా ఉదయం ఆరు గంటలకు చెత్త సేకరణలో పాల్గొంటారన్నారు. ప్రభుత్వం పని ఒత్తిడిని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహిళ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి శానిటేషన్ లో ఉద్యోగాలు చేస్తున్నామని మాకు ఇదేమి కొత్త కాదని ఏ రోజు మేము ఇబ్బంది పడలేదన్నారు. ప్రత్యేకించి ఆరు గంటలకు డ్యూటీ కి వెళ్లడమనేది మహిళా కార్యదర్శిలకు చాలా ఇబ్బందికారణమన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించాలన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కమిషనర్ ఇకనైనా మా ఘోష వినాలన్నారు. మాకంటూ ఒక సమయాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్యదర్శులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు.అనంతరం సచివాలయాలు వచ్చిన తర్వాత విపరీతమైన ఒత్తిడి పెరిగిందన్నారు. సెక్రటరీనే బాధ్యత వహించాలంటున్నారు ఇదెక్కడ న్యాయమన్నారు. పదిమంది ఉన్నా కూడా సెక్రెటరీ ఒక్కరే బాధ్యత వహించాలంటే పదిమంది చేసే పని, ఒక్కరే చేయాలంటే పని ఒత్తిడి అధిక భారమవుతోందని ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్ని పనులు చేస్తామని, మేము మనుషులమే మమ్మల్ని మనుషుల్లా గుర్తించండని మండిపడ్డారు. మాకు ఆత్మాభిమానాలు ఉన్నాయి ఆత్మగౌరవం కోసమే మహిళలు ఉద్యోగాల్లోకి వచ్చామని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఇప్పటికీ చాలామందిని సస్పెండ్ చేశారని,మా ప్రైమరీ డ్యూటీ కానప్పటికీ మమ్మల్ని బాదుల్ని చేస్తున్నారు. పంచాయతీరాజ్ ఆక్టివిటీస్ మా ప్రైమరీ డ్యూటీస్ నేనెప్పుడూ వ్యతిరేకించము, మేమెప్పుడూ చేస్తాము వాటికి కట్టుబడి ఉన్నామన్నారు.( ఐ.వి.ఆర్.ఎస్ ) ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్సివ్ సిస్టం బేస్ చేసుకొని మా పని మేమిది చేస్తున్నామని నిర్ధారించకండి. గ్రౌండ్ లెవెల్ లో చాలా ఉన్నాయని ఆ పరిస్థితులను అర్థం చేసుకొని దాన్ని బట్టి మమ్మల్ని నిర్ధారించాలి. మా పనితీరును నిర్ధారించాలని కాల్స్ ను బట్టి కాదన్నారు.

**సచివాలయ సర్వేలు , పంచాయతీ సర్వేలు అంటూ పంచాయతీ కార్యదర్శులు పై ఒత్తిడి పెరిగింది ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్**

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడి పని భారం పైన ప్రతి జిల్లాలో కలెక్టర్ ని డిపిఓని సీఈఓని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉదయం నుంచి సాయంత్రం ఎనిమిది గంటల వరకు పనిలో నిమగ్నమై పని చేస్తున్నారన్నారు. శానిటేషన్ విషయంలో మా ప్రైమరీ డ్యూటీస్ ని ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు. శానిటేషన్ డ్యూటీ అయిన తర్వాత ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఐదు వరకు సచివాలయ సర్వేలు , పంచాయతీ సర్వేలు అంటూ పంచాయతీ కార్యదర్శులు పై ఒత్తిడి పెరిగిందనీ పని ఒత్తిడి తగ్గించాలని కోరుతున్నామన్నారు. కమిషనర్ కి ప్రిన్సిపల్ సెక్రటరీ కి సిపిఆర్ కార్యాలయ సిబ్బంది మాపై తప్పుడు సమాచారం ఇస్తున్నారని , కమిషనర్ కార్యాలయాలలో తమని చాలా హీనంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాపై ఒత్తిడి పెరగడంతోనే జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు తమ బాధలను వ్యక్తపరచారన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలు తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా ఐదు వేల కిలోమీటర్ల సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను ప్రజలకు అందే విధంగా పంచాయతీ కార్యదర్శులు శ్రమిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి మా విన్నపం ఒకటే మాపై పని ఒత్తిడి తగ్గించాలని కోరుకుంటున్నామన్నారు. మహిళా కార్యదర్శిలు కుటుంబ బాధ్యతలను నెరవేరుస్తూ ఉద్యోగ విధులను చక్కగా నెరవేరుస్తున్నామని తెలియజేశారు. అయితే కుటుంబము ఉద్యోగ విధులు రెండిటిని సమన్వయం చేయలేక ఒత్తిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, నాగరాజు, రాష్ట్ర నాయకులు శివ మూర్తి, మురళి, రవి కుమార్, భీమేష్, వేణుగోపాల్ రెడ్డి,కొల్లప్ప, మహేష్ కుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,అరుణ్ కుమార్,ప్రతాప్ రాజు, కాసిఫ్, ఎర్రి స్వామి, వెంకటేశులు, గోవిందా రెడ్డి, బెన్ని బాబు, బాషా శివ మూర్తి, కుల్లాయి నాయుడు, కమలాకర్,మురళి, చరణ్, హరి ప్రసాద్,పల్లవి, చంద్రకళ, శ్వేతా పద్మిని, అలివేలమ్మ, గోపాల్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి, ధ్రువ కుమార్, వహీదా బేగం, హైమావతి, శివరాంజని, రామాదేవి, ఖాదర్ వాలి, లక్ష్మినారాయణ,మల్లి, రమణ రెడ్డి, కళ్యాణ్ దుర్గం నుంచి రాఘవేంద్ర, ధనుంజయ, గోవింద, రామాంజి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# జాకీ స్థానంలో రేమండ్ సంస్థ

**330కోట్ల పెట్టుబడులతో.. 3వేల మందికి ఉపాధే లక్ష్యం**

**ఇచ్చిన మాట ప్రకారం గార్మెంట్స్ సంస్థను తీసుకొచ్చాం**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**



**అనంతపురం రాప్తాడు, జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**నియోజకవర్గానికి ప్రఖ్యాత గార్మెంట్స్ పరిశ్రమ రేమండ్ సంస్థ రాబోతోంది. గతంలో జాకీ పరిశ్రమ వచ్చిన ప్రాంతంలోనే ఈ పరిశ్రమ రానుందని అనంతపురం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ స్థాపనకు ఆ సంస్థ ముందుకొచ్చిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్న సమయంలో అధికారం మారడంతో ఆ పనులు అక్కడితో ఆగిపోయాయన్నారు. తమకు కమీషన్లు ఇవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు జాకీ సంస్థను బెదిరించడంతో వారు హైదరాబాద్ కు వెళ్లి యూనిట్ ను ఏర్పాటు చేశారన్నారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో మేము మరో గార్మెంట్స్ సంస్థను తీసుకొస్తామంటూ ఐదేళ్ల పాటు కాలం గడిపారన్నారు. కానీ తాము ఎన్నికల ముందు చెప్పినట్టుగా జాకీ పరిశ్రమను తిరిగి రప్పించడం లేదా అదే స్థానంలో ఆ స్థాయికి తగ్గ పరిశ్రమను తీసుకొస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ప్రఖ్యాత రేమండ్ సంస్థ తమ యూనిట్ ను జాకీ స్థానంలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. రాప్తాడు దగ్గర 26.87 ఎకరాలను ఎకరా రూ. 20 లక్షల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం స్థిర మూలధన పెట్టుబడి (ఎఫ్సీఐ) కింద రూ.330 కోట్లను పరిగణనలోకి తీసుకుని.. దానిపై ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించిందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 3వేల మందికి పరోక్షంగా మరికొన్ని వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. రేమండ్ సంస్థ రాప్తాడుకు వచ్చేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. దీంతో పాటు ఇటీవల దాదూలూరు వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించామని ఇక్కడికి కూడా అనేక కంపెనీలను ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. అలాగే చెన్నేకొత్తపల్లి ప్రాంతంలో కూడా 4వేల ఎకరాలు ఉందని ఇక్కడ రైతులను ఒ?ప్పించి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. ఓవైపు హంద్రీనీవా ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు ఇంకో వైపు పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం చెబుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న నాలుగేళ్లలో ఇవన్నీ పూర్తి చేసే విధంగా పని చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎవర్ని రీకాలింగ్ చేయాలో ప్రజలకు బాగా తెలుసు

**అందుకే మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు**

**మేము ఇచ్చిన హామీలు నెరవేర్చాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తాం**

**మీరు ప్రజల వద్దకు వెళ్తే వారే బుద్ధి చెప్తారు**

**వైసీపీ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై**

**ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన**



**అనంతపురం జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఎవర్ని రీకాలింగ్ చేయాలి ఎవర్ని ఎక్కడుంచాలన్నది ప్రజలకు బాగా తెలుసునని అందుకే మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ నాయకులు చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఆయన తీవ్రంగా స్పందించారు. మేము ఎన్నికల ముందు ఏం హామీలు ఇచ్చాము ఏవి నెరవేరుస్తున్నామన్నది మాకు స్పష్టత ఉందని అలాగే ప్రజలకు కూడా బాగా తెలుసునని ఎమ్మెల్యే కామెంట్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ఐదు సంతకాలు కీలకమైన హామీలు నెరవేర్చేలా చేశారన్నారు. ఇందులో మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి వాటిని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి కూడా అమలు కాబోతున్నాయన్నారు. ఇవన్నీ తట్టుకోలేక రీకాలింగ్ అంటూ కొత్త నాటకాలకు వైసీపీ నాయకులు తెర లేపారన్నారు. సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మేము ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామని అదే మీరు కుట్రలతో ప్రజల వద్దకు వెళ్తే వారే మీకు తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. ఓ వైపు పరామర్శల పేరుతో జగన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలను బలి తీసుకుంటున్నారని ఇంకోవైపు ఆ పార్టీ నాయకులు గతంలో చేసిన తప్పులకు వరుసగా జైలు బాట పడుతున్నారని దగ్గుపాటి విమర్శలు చేశారు. ప్రజల్లో రోజు రోజుకీ మరింత పలుచన అవుతున్నామనే భావనతో ప్రభుత్వంపై ఏదో ?ఒక దుష్ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో రీకాల్ అంటున్నారన్నారు. ప్రజలు వీటిని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

# మంత్రాలయంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి:ఆర్ఏవిఎఫ్




**మంత్రాలయం జూన్29(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం మండలంలోని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైస్కూల్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు రాస్తా రాకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా కృష్ణ మాట్లాడుతూ వలసలకు నిలయమైన మంత్రాలయం మండల కేంద్రంలో హాస్టల్ లేకపోవడం దారుణమని సంవత్సరాల నుంచి ఉద్యమాలు చేస్తున్న ఆటో అధికారులు గానీ ఇటు నాయకులు గాని స్పందించకపోవడం సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బాలికల హాస్టల్ ఉన్న కేవలం మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో బాలికల హాస్టల్ లో లేకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు మండలంలో నియోజకవర్గంలో బాలికల అక్షరాస్య శతాశాతం పెరగాలన్న బాల్యవివాహాలు ఆగాలన్న బాలికలు ఉన్నత విద్య చదవాలన్న మంత్రాలయం మండల కేంద్రంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాల్సిందేనని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రాజేష్ శేషు తదితరులు పాల్గొన్నారు

# యోగ గురువు వస్తే పల్లె పుల్లయ్య భార్య విజయలక్ష్మి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం









**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 28)** శకునాల గ్రామం నందు ఈరోజు యోగ గురువు వస్తే పల్లె పుల్లయ్య, భార్య విజయలక్ష్మి, 42వ వివాహహర్ని కోత్సవం సందర్భంగా గ్రామం నందు హనుమాన్ చాలీసా కోలన్న ఆట వీటితోపాటు అన్నదాన కార్యక్రమం, ప్రతి ఇంటికి దుప్పటి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నవారు వస్తే పల్లె పుల్లయ్య, భార్య విజయలక్ష్మి, బంధువులు పాల్గొన్నారు మరియు సర్పంచ్ రాధిక, ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి, బాబు రెడ్డి ,ప్రతాప్ రెడ్డి, రామిరెడ్డి, చంద్ర రెడ్డి, వెంకటేశ్వర శెట్టి, వాసు శెట్టి, సూర్యశెట్టి, రాఘవ శెట్టి, జంగం శంకరయ్య, జంగం పుల్లయ్య, జంగం రామయ్య, జంగం శేఖరయ్య, జంగం బాల లింగయ్య, బోయ శంకర్, కట్టప్ప పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా సచివాలయ ఉద్యోగుల బదిలీలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



**అనంతపురం కలెక్టరేట్ జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**సచివాలయ ఉద్యోగుల బదిలీలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల బదిలీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా చేపట్టాలన్నారు. రేషనలైజేషన్ ప్రకారం సచివాలయం వారిగా బదిలీలు చేపట్టాలన్నారు. నకిలీ సర్టిఫికెట్లు తీసుకువస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, సొంత మండలానికి ఇవ్వడానికి వీలు లేదన్నారు. ప్రశాంతంగా, ఎలాంటి సమస్య లేకుండా సచివాలయ ఉద్యోగుల బదిలీలను నిర్వహించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, డీఎస్పీ మహబూబ్ బాషా, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సర్వే ఏడి రూప్లా నాయక్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై బిఆర్ఎస్ దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం

**మహాన్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



**అనంతపురం శింగనమల, జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**
హైదరాబాద్ లో మహాన్యూస్ కార్యాలయంలో బిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతం కల్గించే చర్యగా భావించాల్సి ఉంటుందని శింగనమల ఏమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. మహాన్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ అంశం అన్నది తెలంగాణంలో గత కొంతకాలంగా నడుస్తోందన్నారు. దీనిపై మీడియా ప్రతినిధులు తమకు అందిన సమాచారం మేరకు వార్తలు ప్రసారం చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మహాన్యూస్ ప్రసారం చేసిన అంశాలు మీకు ఇబ్బంది కల్గించి ఉంటే వాటిని మరో రూపంలో ఖండించాల్సి ఉందన్నారు. లేదా చట్టపరంగా ముందుకెళ్లవచ్చన్నారు. కానీ అవన్నీ మానేసి ప్రజాస్వామ్యంలో ?ఒక రాజకీయ పార్టీగా ఉంటూ బాధ్యత మరిచి ప్రవర్తించడం సరికాదన్నారు. ఈ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ లో ఇలాంటివి జరగకుండా మహాన్యూస్ కు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు.

# 5 లక్షల,65 వేల 473 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలంలో చిట్యాల గ్రామానికి చెందిన సయ్యద్ జాన్ బాషా, గంగవల్లి పోచవరం గ్రామానికి చెందిన తోట అంకమ్మ, తోట అరుణ, వేమవరం గ్రామానికి చెందిన కట్ట గిరికృష్ణ , మాచినేనిపాలెం గ్రామానికి చెందిన సాధినేని పుల్లారావు, బొల్లా రాణి, బోజడ్ల లక్ష్మి , కంభంపాడు గ్రామానికి చెందిన ఇంగువ భవాని శంకర్ , మక్కపేట గ్రామానికి చెందిన నూతక్కి రాని, గుట్ట ఉమా ఫణీంద్ర, నరకుల్ల వెంకటేశ్వర్లు, అల్లూరుపాడు గ్రామానికి చెందిన ఆవుల శ్రీనివాసరావు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 5 లక్షల 65 వేల 473 రూపాయల చెక్కులను వారి గ్రామాల్లో స్థానిక నేతలతో కలిసి ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్షలాది మంది గల అనారోగ్య బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ నిధి ఎంతో మందికి జీవన దీపం లాంటిది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు గారు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించవచ్చు.

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).**

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలోని మహానాడు రోడ్డులో గల సుజన ది వెన్యూ కన్వెన్షన్ నందు ఈరోజు విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష 360 కార్యక్రమంలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు, తిరువూరు ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మిషా తో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ఇది ఒక వినూత్న కార్యక్రమం అని అన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో సీసీ కెమెరాలు అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మధ్యకాలంలో హౌస్ రోబరి జరిగితే దానిని జగ్గయ్యపేట పోలీసు వారు వెంటనే సిసి ఫుటేజ్ ల ద్వారా ఛేదించారు. అదేవిధంగా చైన్ స్నాచింగ్ కేసును కూడా ఛేదించి



నేరగాళ్లను పట్టుకున్నారు. మిస్సింగ్ కేసు ఇలా ఎన్నో కేసులను చేదించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతున్నాయని అన్నారు.
సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్రజల నివాస ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వాణిజ్య కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నేరచరిత్ర గల వారిపై నిఘా పెట్టడం సులభమవుతుంది. ఈ సీసీ కెమెరాలు నేరస్థులకు భయాన్ని కలిగిస్తాయి, చట్టబద్ధంగా





జీవించే ప్రజలకు రక్షణ కల్పిస్తాయని అన్నారు."
అంతేకాక, ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. "ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా కనిపించే విషయాలను పోలీసులకు తెలియజేయాలి. మనమంతా కలిసి పనిచేస్తేనే సమాజాన్ని నేరాల నుంచి రక్షించగలుగుతాం," అని తెలిపారు.

# చంద్రబాబు హామీల అమలులో ఘోర విఫలం.

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 28, ( రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల విమర్శించారు. జిల్లాల పర్యటనలో భాగంగా శనివారం కాకినాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కళా వెంకట్రావు భవనంలో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. తొలుత స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "సూపర్ సిక్స్" హామీలు అన్నీ కేవలం ప్రచార హంగుకు మాత్రమేనని, వాస్తవంలో అవి "సూపర్ ఫ్లాప్" అయ్యాయని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాలకు సాయమందిస్తామన్న మాటల వెనుక ఇప్పుడు ఆంక్షలు, నిబంధనలు పెట్టడం అన్యాయమని తెలిపారు.
ప్రజల తరపున పోరాడే పార్టీ – కాంగ్రెస్ మాత్రమే



అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నా, ప్రజల సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు."మహా సముద్రం లాంటి కాంగ్రెస్"లో ప్రాంతీయ పార్టీలు కలవడం అనివార్యమని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ బలంగా డిమాండ్ చేస్తోందని చెప్పారు. ఉక్కు కోసం ఉద్యమిస్తున్న ప్రజలకు మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుత్థానానికి కృషి కొనసాగుతుందని తెలిపారు. కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు నియోజకవర్గాల స్థాయిలో పర్యటనలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. పార్టీకి అంతర్గతంగా ఉన్న వర్గ పోరులను నివారించి, అందరికీ సమాన ప్రాతిపదికన అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. పాతతరం నాయకులతో పాటు యువతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పార్టీకి కొత్త శక్తిని అందిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ కార్యకర్తలకు ధైర్యం కలిగిస్తూ, ప్రజల నమ్మకాన్ని పొందేందుకు నిరంతరంగా పనిచేస్తామని తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ వారిగా నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి, సీడబ్ల్యూసీ సభ్యులు డా. ఎంఎం. పళ్ళంరాజు, జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానంద రావు, నగర అధ్యక్షుడు చెక్కా నూకరాజు, ఐఎన్టీయూసీ అధ్యక్షుడు తాళ్ళూరి రాజు, గాంధీ రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత మార్గాలు.. నవ్య పరిశ్రమలకు సోపానాలు

**- ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీపై అవగాహన కల్పించాలి**

**- కొత్త యూనిట్లు ఏర్పాటు దిశగా యువతను, మహిళలను ప్రోత్సహించాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచానికి ప్లాస్టిక్ కాలుష్యం పెను సవాలుగా మారిన ప్రస్తుత పరిస్థితిలో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీతో ముఖ్యంగా యువత, మహిళలు కొత్త పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా, పారిశ్రామికవేత్తలుగా ఎదగొచ్చని, ఈ విషయంపై సమన్వయ శాఖలు అవగాహన కల్పించడంతో పాటు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ప్లాస్టిక్ ఇయర్‌బడ్స్, క్యాండీ స్టిక్స్, పాలీస్టరిన్ (థర్మోకోల్) వస్తువులు వంటి నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే చెక్క స్పూన్‌లు, గుడ్డ సంచులు, కంపోస్టబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పర్యావరణానికి మేలుచేసే వివిధ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని. వీటిని ఉత్పత్తి చేసే యూనిట్లను ఏర్పాటుచేసి తమతో పాటు



పది మందికి ఉపాధి కల్పించేలా ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికే పర్యావరణ హిత ఉత్పత్తుల పరిశ్రమలను విజయవంతంగా నడుపుతున్నవారితోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టడంతో పాటు ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్



లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కాలుష్యం లేని ఆహ్లాదకర వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు కానుకగా ఇచ్చే దిశగా పీసీబీ తీసుకుంటున్న చర్యలు, గాలిలో పీఎం10 సూక్ష్మ ధూళికణాల స్థాయిని విశ్లేషించేందుకు ఉపయోగించే ఆధునిక సాంకేతికత పరికరాలను కూడా కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనగంచి నాగమల్లేశ్వరరావు కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకకు నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి హాజరై చిరంజీవిని ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులను ఆశీర్వదించిన మొండితోక జగన్మోహనరావు.
నందిగామ మండలం రుద్రవరం గ్రామం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ జిల్లేపల్లి రాము



కుమార్తె, కుమారుల నూతన వస్త్రాబహుకరణ వేడుకకు నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, జగ్గయ్యపేట నియోజకవర్గం వైస్సార్సీపీ



ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు పార్టీ నాయకులతో కలసి హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అమెరికా రాజధానిలో ఘన సత్కారం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ నియోజకవర్గ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అమెరికా రాజధానిలో ప్రవాస భారతీయులు, వారి తల్లి దండ్రుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. విద్యావంతురాలు, ఘన రాజకీయ వారసత్వ విలువలో తెలుగుదేశం పార్టీ విప్



గా, ప్రజా సేవలో సాగుతున్న సౌమ్యను తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు అభినందించారు. భాను మాగులూరి, సతీష్ చింతా రంజిత్ కోమటి ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరచారు. ఆంధ్ర రాష్ట్ర ప్రగతి ఈనాడు దార్శనిక నాయకుడు చంద్రబాబు నాయుడి నాయకత్వంలో పనిచేస్తున్న తంగిరాల సౌమ్య లాంటి ఎమ్మెల్యేలదే అని ప్రవాసుల తల్లి దండ్రులు తెలిపారు. వారి తండ్రి ప్రభాకరావుతో గల గత అనుభవాలను నందిగామ ఎన్నారైలు పంచుకున్నారు. సౌమ్య మాట్లాడుతూ ప్రవాసులు విజ్ఞానవంతులని రాష్ట్ర ప్రగతికి, యువత భవితకు ఇక్కడ మీరు, అక్కడ మేము కల్సి సమిష్టిగా ముందుకెళ్లాలని. ముఖ్యంగా యువత సాంకేతిక రంగంలో అవకాశాలను అందిపుచ్చుకొని ప్రపంచ వేదికపై సత్తా చాటాలని. సప్త సముద్రాలూ దాటి ఇంత మంది తెలుగు వారు తమ ఆత్మీయతను పంచుకోవటం సగౌరవంగా భావిస్తున్నానన్నారు.

# నారాలశెట్టి విజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయం నందు పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సామినేని ఉదయభాను అనుచరులు నారాల శెట్టి విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా జనసేన



పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా నాయకులు బడిత శంకర్, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, కొంపల్లి అరుణ్ కుమార్ , గాదిరెడ్డి అమ్ములు, దోమకొండ అశోక్, సామినేని రాము, పల్లి దుర్గ ప్రసాద్, కొండవీటి ఈశ్వర్, రామాయణం కోటి, సమంత సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు సహకరించండి.

**అర్హులైన యువ ఓటర్ల నమోదు దిశగా ప్రోత్సహించండి. - డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
దోషరహిత, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అర్హులైన యువ ఓటర్లను నమోదు



చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కలెక్టరేట్‌లోని ఎవిఎస్ఎన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు బూత్ లెవెల్ అధికారులతో బూత్ లెవెల్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకొని అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్‌వోకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వాటికి సంబంధించి ఫారం–8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన ప్రస్తుత వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్వో నివృత్తి చేశారు.
మరణించిన ఓటర్ల తొలగింపు పై అన్ని స్థాయిలలోను విచారణ చేయాలని, ఒకే కుంటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా, ఒకే డోర్ నెంబర్‌తో నమోద్కై ఉన్న నగరపాలక సంస్థ పరిధిలో అపార్టమెంట్ విషయంలోను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాజకీయ పక్షాల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఎన్నికల సెల్ డిప్యూటీ తహాశీల్ధార్ ఎఎస్ఆర్ గోపాలరెడ్డి, వై రామయ్య (టిడిపి), తరుణ్ కాకాని (బీజేపీ), బి. పుష్పరాజ్ (బిఎస్‌పి) బొర్రా కిరణ్ (ఐఎన్‌సి), ఎస్. అనిల్‌చంద్ (ఐఎన్‌సి) పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై ధర్నా

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జూలై 4న విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టడం జరుగుతుంది. ఈ ధర్నాని జయప్రదం చేయాలని. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్



మాట్లాడుతూ విజయవాడ కార్పొరేషన్ లో ఇంజనీరింగ్ కార్మికులు 25 నుండి సమ్మె చేస్తూ ఉన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం 26,000/- ఇవ్వాలని. కార్మికులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి. లేనియెడల జులై నాలుగు తర్వాత రాష్ట్రంలో ఇతర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులందరూ కూడా సమ్మెలో ఉంటారని తెలియజేస్తూ. ఈరోజు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణంలో జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా పరిమి రవి. కార్యదర్శిగా శ్రావణ్ కుమార్, కోశాధికారిగా కండెల శ్రీను, ఉపాధ్యక్షులుగా కస్తాల దాసు, సహాయ కార్యదర్శి దారెల్లి అశోకు. ఇంజనీరింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆశీస్సులు అందజేసిన సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
రుద్రవరం గ్రామ ఎంపీటీసీ సభ్యులు జిల్లేపల్లి రాము కుమార్తె ఓణీల వేడుక, కుమారుని పంచల వేడుక పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.



# రోడ్డు పనులు ప్రారంభించిన కుప్పం టిడిపి నాయకత్వం

**కుప్పం (రిపబ్లిక్ న్యూస్,) జూన్ 28**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కుప్పం పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఎమ్మెల్సీ కడ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఏపీ ఎస్ ఆర్ టి సి ఉపా అధ్యక్షుడు పిఎస్ మునిరత్నం టిడిపి రాష్ట్ర కార్యనిర్మాక కార్యదర్శి కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ వివాహ కమిటీ అధ్యక్షులు కడ కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్ బాబు సహాయ సహకారలతో కుప్పం పట్టణ కొత్తపేట నేతాజీ రోడ్ నుండి రాజు కాలనీ కూడలి వరకు పెండింగ్లో ఉన్న రోడ్డు పనులు పురపాలక సంఘ అధ్యక్షులు సెల్వరాజ్ ఆధ్వర్యంలో పట్టణ టిడిపి అధ్యక్షులు రాజకుమార్ కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ కమిటీ విభాగ సభ్యుడు కన్నన్ అప్పు,వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్చంద్రశేఖర్ స్థానిక టిడిపి నాయకులు ముఖేష్ అన్వర్ భాష మునియప్ప వేణు తిరుమగళ్ ఆర్ముగం దిలీప్ తదితరులతో కలిసి భూమిపూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగినది

## కుప్పంలో తల్లికి వందనం పథకం లబ్ధిదారులుగా గుర్తించండి



**కుప్పం (రిపబ్లిక్ న్యూస్ )జూన్ 28**

ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి తల్లికి వందనం పథకం లబ్ధిదారులుగా జాబితాలో చేర్చాలని ఎమ్మార్పీస్ నాయకులు శుక్రవారం కుప్పంలో విద్యాశాఖ అధికారులను వినతి పత్రం అందజేయడం ఔట్సోర్సింగ్ ఉద్యోగాలుగా పనిచేస్తున్న వారికి తల్లివందనం లబ్ధిదారులుగా జాబితా నుంచి తొలగించడం బాధాకరమని అన్నారు వారికి న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రకాష్ మాదిగ పేర్కొన్నారు

## నూతన బైక్ ను ప్రారంభించిన సామినేని దంపతులు.





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణం కు చెందిన పోలంపల్లి బాలకోటి నూతనంగా కొనుగోలు చేసిన ఎలెక్ట్రిక్ బైక్ ను జగ్గయ్యపేటలోని సామినేని ఉదయభాను నివాసం నందు ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమల భాను. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన నాయకులు ఆవాల భవాని ప్రసాద్, మాజీ కౌన్సిలర్ శేషం ప్రసాద్, న్యాయవాది సామినేని రాము, సుంకర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**



కంచికచర్ల పోలీస్ స్టేషన్ నందు ప్రధాని మోడీ పిలుపుమేరకు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా నందిగామ బిజెపి యవమోర్చా ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో సమాజంలోని ప్రతి పౌరుడు భాగస్వామ్యం అవ్వాలని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యవమోర్చా నాయకులు శివకృష్ణారెడ్డి కాలువ మహేష్, నియోజకవర్గ కన్వీనర్ సీతారామయ్య, కోకన్వీనర్ శ్రీనివాసరావు , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాంబశివరావు, స్టేషన్ రైటర్ చిరంజీవి, కానిస్టేబుల్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# "అమ్మ" మార్గదర్శనంతో బంగారు కుటుంబాలకు బాటలు వేయండి

### - పీ4 కార్యక్రమం లో "అమ్మ "అడుగులు కలపాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**



సామాజిక కార్యక్రమాల నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సాధించిన ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ). పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన వినూత్న పీ4 విధానం అమల్లోనూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.

ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ప్రతినిధులు శనివారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ఉన్నత విద్య అభ్యసించేందుకు అసోసియేషన్ కృషిచేస్తోందని. ఏటా దాదాపు 450 మందికి రూ.18 లక్షల ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు వివరించారు. మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ను దత్తత తీసుకొని విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు వంటివాటిని అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ నగరంలో ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అమ్మ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 (ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజలు భాగస్వామ్యం) విధానాన్ని తీసుకొచ్చిందని. పేదలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు ఆయా కుటుంబాలకు సరైన మార్గనిర్దేశనం అవసరమని పేర్కొన్నారు. అమ్మ అసోసియేషన్తో పాటు సభ్యులు బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా వ్యవహరించేందుకు ముందుకు రావాలని కోరారు. స్వర్ణాంధ్ర ఏ 2047 సాకారానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి అమ్మ అసోసియేషన్ చేయి కలపాలని, పేదరిక నిర్మూలనకు చేయూత నివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు యార్లగడ్డ సుబ్బారావు, కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, ప్రస్తుత ప్రెసిడెంట్ గారపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎవరు ఎటువంటి ప్రలోభాలకు లోంగవద్దు మోసపూరితమైన వ్యక్తుల మాటలు నమ్మవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఈనెల 25వ తేదీన ఆశా కార్యకర్తల నియామకంపై వెలువడిన నోటిఫికేషన్ అనుసరించి జిల్లాలో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఇతర మాధ్యమాల ద్వారా ఆశా కార్యకర్తల పోస్టులు కొందరు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి మోసపూరితమైన చర్యలకు పాల్పడుతున్నట్లు మా దృష్టికి వచ్చిన నేపథ్యంలో

జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఇచ్చిన సంయుక్త పత్రిక ప్రకటనలో భాగంగా ఆశా కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎవరు ఎటువంటి ప్రలోభాలకు లోంగ వద్దని అదేవిధంగా మోసపూరితమైన వ్యక్తుల మాటలు నమ్మవద్దని ఆశా కార్యకర్తల నియామకం కమ్యూనిటీ ప్రాసెస్ మార్గదర్శకాల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖలు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే నియామక ప్రక్రియ నడుస్తోంది. జిల్లా హెల్త్ సొసైటీ ద్వారా పూర్తిగా మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతాయని అర్హతలు అనుసరించి అభ్యర్థులు ఎంపిక జరుగుతుందని తెలియజేస్తూ ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

# మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - సైన్స్ (మిట్స్)లో

## క్వాంటం న్యూరోమార్ఫిక్ కంప్యూటింగ్పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్....

**మదనపల్లి(రిపబ్లిక్ న్యూస్) జూన్ 28**



మదనపల్లెలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్స్ (మిట్స్)లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం,జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం ,ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్తో కలిసి"క్వాంటమ్ న్యూరోమార్ఫిక్ కంప్యూటింగ్ ఫర్ సస్టైనబుల్ జనరేటివ్ ఏ.ఐ "పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (%ఖీణ్గా%)ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.సురేంద్రన్,పుదుచ్చేరిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాల్గొనారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యూరోమార్ఫిక్ కంప్యూటింగ్లో ఉద్భవిస్తున్న ధోరణులు మరియు జనరేటివ్ ఏ.ఐ ని అభివృద్ధి చేయడంలో దాని పాత్రపై అంతర్దృష్టులను పంచుకున్నారు. క్వాంటం కంప్యూటింగ్,న్యూరోమార్ఫిక్ ఇంజనీరింగ్ మరియు స్థిరమైన నమూనాల అత్యాధునిక రంగాలలో ఫ్యాకల్టీ సభ్యుల జ్ఞానం మరియు బోధనా సామర్థ్యాలను పెంపొందించడం ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రమ్ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు మరియు పరిశ్రమ నిపుణుల నుండి నిపుణుల సెషన్లు ఉంటాయి,మానవ మెదడు నుండి ప్రేరణ పొందిన వినూత్న గణన నమూనాలు,శక్తి-సమర్థవంతమైన పరిష్కారాలు పై అవగాహన కల్పించారు. ఆరోగ్య సంరక్షణ,ఆర్థికం, మీడియా మరియు విద్య వంటి రంగాలను ప్రభావితం చేసేలా జనరేటివ్ %AI% వేగంగా అభివృద్ధి చెందింది అని అన్నారు. పెద్ద ఎత్తున జనరేటివ్ మోడల్లకు శిక్షణ ఇవ్వడం తరచుగా అపారమైన శక్తి మరియు గణన ఖర్చులతో కూడుకున్నది అని అన్నారు. కార్యక్రమం లో విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, కన్వీనర్ డాక్టర్ నిధ్యా తదితరులు పాల్గొన్నారు. ...

## అతిసార నిరోధక పై ప్రజల్లో అవగాహన

**రామసముద్రం(పబ్లిక్ న్యూస్) జూన్ 28**



రామసముద్రం మండలం లోని కుదురు చీమనపల్లె గ్రామ పంచాయతీలోని వై.కురప్పల్లె గ్రామంలో అతిసార వ్యాధి నివారణ చర్యలపై సి హెచ్ ఓ జయరామ్ ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారు. ఓ ఆర్ ఎస్ ద్రవణాన్ని తయారు చేయు విధానం,ఓ ఆర్ ఎస్ వల్ల ఉపయోగాలు చేతులు పరిశుభ్రపరుచు విధానాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. సి హెచ్ ఓ జయరామ్ మాట్లాడుతూ అతిసారం అనేది ఒక సాధారణ వ్యాధి అని కానీ ఇది తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంటే లక్షణాలు కనిపిస్తే,వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిదని తెలియజేసారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జయరామ్, ఏ ఎన్ ఎం సుగుణమ్మ ఆశావర్కర్లు మంజుల,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్ని కుల క్షత్రియ కమ్యూనిటీ భవనం కు 93 సెంట్లు కేటాయింపు





**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్ 28)**2015 లో మన ఆరాధ్య దైవం అనే శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కుప్పం నియోజకవర్గ వన్నియ కుల క్షత్రియ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం తొంబై మూడు సెంట్లు కేటాయించడం జరిగింది. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల పెండింగ్లో ఉన్న దానిని నియోజకవర్గ నాయకులు పెద్దలు కడపీడి గారిని విన్నవించుకోగా తాసిల్దార్ గారి పర్మిషన్తో సర్వే కొరకై క్లీనింగ్ చేస్తున్న కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, నియోజకవర్గ అధ్యక్షులు రుద్రప్ప, రాష్ట్ర డైరెక్టర్లు, నియోజకవర్గ నాయకులు ఈరోజు అత్యల్ప కాలంలో మన కుప్పం ఆత్మీయ బంధువైన గౌరవ ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్ సార్ దృష్టికి మరియు నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం సార్ గారి దృష్టికి తీసుకెళ్ళనున్నారు.

# ప్రజా స్వామ్యంలో ఇలాంటి దాడులకు తావులేదు

### తెలంగాణ ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలి

### మహాన్యూస్ కార్యాలయంపై దాడి మీద ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన



**అనంతపురం రాప్తాడు, జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**

ప్రజాస్వామ్యంలో పత్రికలు, టీవీ ఛానళ్లపై దాడులు ఎంత మాత్రం సరికాదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం హైదరాబాద్ లోని మహాన్యూస్ ప్రధాన కార్యాలయంపై బిఆర్ఎస్ కార్యకర్తలు చేసిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. మన వ్యవస్థల్లో మీడియా అనేది నాల్గవ స్తంభం అని.. అలాంటి వాటిపై రాజకీయ పార్టీలు దాడి చేస్తే ఎవరూ హర్షించరన్నారు. వారు ప్రసారం చేసే వార్తలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే.. మీరు మరో మార్గంలో తెలియజేయాలి కానీ దాడులు ఎలా చేస్తారన్నారు. మహాన్యూస్ మొదటి నుంచి ప్రజల పక్షాన నిలబడుతోందని.. కొన్ని సార్లు వారు ప్రసారం చేసే వార్తలు రాజకీయ పార్టీలకు నచ్చకపోవచ్చన్నారు. అయితే వీటి మీద చట్ట పరంగా ముందుకెళ్లే అవకాశం అందరికీ ఉంటుందన్నారు. అంతేకానీ ఇలాంటి చర్యలుకు దిగడం సరైంది కాదన్నారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

# రీకాలింగ్ మేనిపెఫ్టో పేరుతో కొత్త దోపిడీకి తెర లేపిన వైసిపి

### క్యూఆర్ స్కాన్ చేసి డబ్బు కొట్టేసిన వైసీపీ నాయకులు

### వైసీపీ నాయకుల దోపిడి పై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దిన్



**అనంతపురం జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**మొన్న గంజాయి, నిన్న బెట్టింగ్, నేడు చీటింగ్ పేరుతో ప్రజలను వైసీపీ నాయకులు మోసం చేస్తూ ప్రజల నుంచి డబ్బులు కొట్టేస్తున్నారని మాజీ గ్రంథాలయ చైర్మన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిరయతి గౌస్ మోద్దిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రీకాలింగ్ మేనిఫెస్టో పేరుతో మరోసారి వైసీపీ తన దొంగ బుద్ధిని బయట పెట్టిందన్నారు. నిన్నటి రోజున ఆనందపురం జిల్లాలో రీకాలింగ్ పేరుతో వైసిపి నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలు వైసీపీ నాయకులు ఓ దగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా జవహర్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జవహర్ కాలనీలో బోయ ఎర్రప్ప అనే వ్యక్తి దగ్గరికి వెళ్లి తామిచ్చిన క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేయమని తెలిపారు. బోయ ఎర్రప్ప ఫోన్ తీసుకుని వైసీపీ నాయకులు ఫోన్ పే ను స్కాన్ చేసి అతని అకౌంట్ లో ఉన్న 11వేల రూపాయలను కొట్టేసారన్నారు. నిన్నటి రోజు సాయంత్రం దుకాణం వద్ద సరుకులు కొనుగోలు చేసి డబ్బులు కొట్టడానికి చూడగా అకౌంట్ ఖాళీ చూపించడంతో ఎర్రప్ప లబోదిబోమన్నాడు. వైసీపీ నాయకులు తన డబ్బు కొట్టేశారంటూ బోయ ఎర్రప్ప పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడన్నారు. ఇలా వైసీపీ నాయకులు అధికారం ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకున్నారని, ఇప్పుడు ఇలా ప్రజల డబ్బును కూడా దోచుకుంటూ పబ్బం కడుతున్నారన్నారు. రీకాలింగ్ పేరుతో వైసిపి నాయకులు జిల్లా దగ్గరకు వస్తే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గౌస్ మొద్దీన్ తెలిపారు.

## అరవల్లి మాలల పై దాడి ప్రభుత్వ కుట్రభాగం

### : ఉప్పులేటి దేవి ప్రసాద్ ఆర్. పి. ఐ. (బి. ఎ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు





**పశ్చిమ గోదావరి 28 జూన్ (రిపబ్లిక్ న్యూస్ ):**27జూన్ నాడు అత్తిలి మండలం,ఆరవల్లి గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన మాలలపై దాడిని ఖండిస్తూ, ' RPI రాష్ట్ర అధ్యక్షులు మరియు అఖిల భారత మాల సంఘాల %JAC%, మాలల ఐక్యవేదిక, మాలసేన,దళిత ప్రజా సమితి మ్మొదలగు సంఘాల ఆద్వర్యంలో, .ఉప్పులేటి దేవీ ప్రసాద్ నాయకత్వంలో బాధితులను తణుకు ప్రభుత్వ హాస్పటల్ లో పరామర్శించి, తరువాత ఆరవల్లి గ్రామం వెళ్ళి అక్కడ బాధితులను అడిగి, సమాచారం తీసుకుని తదుపరి %C.I,S I% లను కలిసి నేరస్తులను కఠినంగా శిక్షించాలని, %FIR% లో లేని నేరస్తులను వెంటనే అరెస్ట్ చెయ్యాలని, ముప్పిడి ప్రతాప్ అనే మాస్టర్ మైండ్ నీ %A%1 గా చేర్చాలని,మారనాయుధాలను, చేన్లు,కత్తులు, కొడవళ్ళు, మొదలైనవి స్వాదీనం చేసుకోవాలని, వాటిని కేసులో సాక్ష్యాలుగా పెట్టాలని మరియు బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని, న్యాయసహాయం,మరియు వైద్యసహామం అందించాలని డిమాండ్ చేయటం జరిగింది. దీనిపై ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి, స్థానిక %SP% లు సరైన విధంగా స్పందించాలని డిమాండ్ చేయడం జరిగింది ఉప్పులేటి రిపబ్లిక్ మీడియా తో మాట్లాడుతూ, తణుకు అరవల్లి మాలల పై జరిగిన దాడిని తాము అగ్రవర్గాల కుట్రలో భాగంగానే బావిస్తాం అంటూ ఇది ప్రస్తుత పాలక ప్రభుత్వ రెండు వర్గాల మధ్య గొడవ సృష్టించే కుట్రపూరీత ప్రత్యేక విధానంలో భాగంగా కూడా మేము బావిస్తాం అన్నారు "!

# సంఘ విద్రోహ శక్తులుగా పోల్చడం సరికాదు

**మత విశ్వాసాలను దెబ్బతీయద్దు**

**నిబంధన ప్రకారం దర్యాప్తు చేశారు**

**ప్రజా సంఘం నాయకుల తీరును**

**ఖండించిన ఏబీవీపీ హిందూ వాహిని**




**వికారాబాద్ జిల్లా జూన్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
హిందూ మనోభావాలను దెబ్బతీస్తూ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ మత విశ్వాసాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన ఉపాధ్యాయ సంఘ నాయకులపై ప్రజా సంఘ నాయకుల పై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ,హిందూ వాహిని నాయకులు కోరారు. ఏబీవీపీ, హిందూ వాహిని ప్రతినిధులను బిజెపి నాయకులను కొంతమంది సంఘ విగ్రహ శక్తులు, అల్లరి మూకలు అనడాన్ని ఏబీవీపీ హిందూ వాహిని నాయకులు తీవ్రంగా ఖండిస్తూ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూయాలాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇటీవల సైన్స్ టీచర్ పశువు పచ్చి మెదడును తీసుకురావడమే కాక, పచ్చి మెదడుతో డైనింగ్ హాల్లో కూర్చోవడం, ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇట్టి విషయం పై హిందూ మనోభావాలు దెబ్బ తినడంతో దీనికి నిరసనగా శాంతియుతంగా స్కూల్ ముందు విద్యార్థి సంఘ నాయకులు ,విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్థులతో కలిసి హిందూ వాహిని ఏబీవీపీ నాయకులతో కలిసి శాంతియుత నిరసన చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిరసనను చూసి ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యార్థి తల్లిదండ్రులతో అలాగే స్థానిక ఉపాధ్యాయులతో దర్యాప్తు చేసి విచారణ చేసిన అనంతరం స్కూల్ టీచర్లు సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. కానీ ఇది గమనించక ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ప్రజా సంఘలు అని చెప్పుకుంటూ మత విశ్వాసాలు దెబ్బతీసే విధంగా ప్రజా సంఘ నాయకుగా సంఘ విద్రోహ శక్తులు అని మాట్లాడడం సరికాదని అన్నారు. మరో వైపు తోటి ఉపాధ్యాయులను అగౌరపరిస్తూ ప్రజాసంఘ నాయకులు మాట్లాడిన తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఇట్టి వారిపై సంబంధిత అధికారులు పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు నర్సింలు నగర కార్యదర్శి చేతన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ ఎబివిపి నాయకులు చందు రఘుహిందు వాహిని రాష్ట్ర సమాచార టోలి సభ్యులు రాము సాగర్, హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ , హిందు వాహిని సభ్యులు గణేష్, భారత్, చంద్ర శేఖర్ , విశాల్, మధు, శ్రవణ్, సాయి, తదితరులుఉన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యం లో నూతన షడ్డును(స్టేజి) ప్రారంభించిన ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్,నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు 1983-1984 సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులు వారు చదివిన పాఠశాలకు ఏదైనా జ్ఞాపికల సహాయం చేసి పాఠశాల రుణం తీర్చుకోవలానే ఉద్దేశంలో భాగంగా ఈరోజు మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యం పాఠశాలలోనీ నూతన షెడ్డు(స్టేజి) నీ నిర్మించి దాని ప్రారంభోత్సవానికి ముక్య అతిధులుగా హాజరైన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ ,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రెడ్డి .అనంతరం వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇంత చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందుకు ఎంతో సంతోషంగా ఉందని సమాజం లో ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు రాకేష్ శేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్,ఆనంద్ స్వరూప్ శేట్కర్, దారం శంకర్ సెట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, తాహెర్ అలీ, ఉపాధ్యాయుల బృందం,పూర్వ విద్యార్థులు బృందం తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా జర్నలిస్టు ల అక్రిడేషన్ గడువు మూడు నెలలు పెంపు

### -జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**
జర్నలిస్టుల అక్రిడేషన్ గడువును సెప్టెంబర్ 30 వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ ప్రావిణ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డిలోని డీపీఆర్టీ కార్యాలయంలో పెట్టిన స్టిక్కర్ ఆగస్టు ఒకటి నుంచి వేసుకోవాలని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఈ విషయాన్ని గమనించాలని చెప్పారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

### -కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో ప్రచారం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పి సీఈవో జానకి రెడ్డి, డిఆర్డిఓ జ్యోతి పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీని స్వచ్ఛ పట్టణంగా మారుద్దాం టిజిఐసీ పర్సన్ నిర్మలారెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**
సంగా రెడ్డి పట్టణ కేంద్రంలోని సంగారెడ్డి మున్సిపాలిటీని స్వచ్ఛ పట్టణంగా మారుద్దామని టిజిఐసీ పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు.సంగారెడ్డి లోని 32వ వార్డులో వందరోజుల ప్రాథమిక కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ జెండా దిమ్మెలు నిర్మించుకొని జెండా ఎగరవేయాలి

### సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**
అందోల్ నియోజకవర్గం,అందోల్ మండలం ,డకూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి గ మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ జెండా దిమ్మెలు నిర్మించుకొని జెండా ఎగరవేయాలని ప్రతి గ్రామంలో సభ నిర్వహించి ఎమ్మార్పీఎస్ సాధించిన విజయాలను అన్ని వర్గాలకు వివరించడంతోపాటు అన్ని వర్గాల సమాజాన్ని కూడగట్టి ఎగరవేయాలని సభ నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంటెనోళ్ల సంజీవయ్య మాదిగ,పొట్టి గల్ల మోహన్ మాదిగ,గంధ గళ్ళవీరయ్య మాదిగ ఎమ్మెస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు,నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్, ఎర్రోళ్ల రమేష్ మాదిగ చౌటాకూర్ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్, సాయిబాబా మాదిగ మల్లేష్ మాదిగ ,కరనోల్ల ప్రవీణ్, ముప్పారం మహేష్, అంతమొల్ల యేసు, చెన్నగళ్ళ లక్ష్మణ్, చెన్నగళ్ళ శంకర్, తదితరు పాల్గొనడం జరిగింది.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### యూనియన్ డివిజన్ అధ్యక్షుడు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలోభవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ డివిజన్ అధ్యక్షుడు పెంటయ్య డిమాండ్ చేశారు. సంగారెడ్డి నుండి డీసీఎల్ కార్యాలయంలో జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. దత్తు నాయకులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ పై దాడి ... దుర్మార్గమైన చర్య

**బీఆర్ఎస్ పార్టీ దీనికి బహిరంగ సభ క్షమాపణ చెప్పాలి**

**ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు రేపటి రామాంజనేయులు డిమాండ్**




**అనంతపురం జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఫోన్ ట్రైపింగ్ అంశంపై వార్తలు ప్రసారం చేసిందన్న కారణంతో హైదరాబాద్ లో మహా న్యూస్ ప్రధాన కార్యాలయం మీద దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు రామాంజనేయులులి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ అన్నది సంచలనంగా మారిందని ఇలాంటి సమయంలో మీడియా వార్తలు ప్రసారం చేయడమే బీఆర్ఎస్ పార్టీ ఎలా భావిస్తుందని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(కె టి ఆర్) పై వ్యతిరేక కథనాలు ప్రసారం చేసిందన్న కారణంగా. మహాన్యూస్ ఛానల్ ఆఫీసుపై బిఆర్ఎస్ అల్లరిమూకలు దాడి చేసి.. కుర్చీలు, సోఫాలు, టేబుళ్ళతో పాటు కెమెరాలు, లైట్లు, అద్దాలను, కార్లను ధ్వంసం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇంతమంది ఒక్కసారిగా ఆఫీసులోకి చొరబడి విధ్వంసం చేయటంతో ఉద్యోగులు భయంతో బయటకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. మీడియాలో ప్రసారమైన కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలుండటంలో తప్పులేదన్నారు. అయితే తమ అభ్యంతరాలు ఏమిటో చెప్పాల్సిన పద్ధతి ఇది కాదని రామాంజనేయులు అభిప్రాయపడ్డారు. ఈ సంఘటనపై బిఆర్ఎస్ పార్టీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని... దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలన్నారు. లేనిపక్షంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ దీనిపై రెండు రాష్ట్రాల్లో పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**దాడి చేసిన వారిపై పిడి యాక్ట్ పెట్టాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి కఠిన చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్ర అధ్యక్షులు ఏపీడబ్ల్యూజేయు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్**

**మచ్చా రామలింగారెడ్డి**




**అనంతపురం జూన్ 28 ( రిపబ్లిక్ న్యూస్ )**
మహా న్యూస్ కార్యాలయంపై రాజకీయ పార్టీలు దాడి చేయడం మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని ప్రజాస్వామ్యంలో ఇది మాయని మచ్చ అని దాడుల ద్వారా మీడియాని తమ ఆధీనంలో తీసుకోవాలని చూస్తే తిరుగుబాటు తప్పదని ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశు లు, ఆనంతపురం జిల్లా కార్యదర్శి విజయరాజు తీవ్రంగా ఖండించారు, దాడి చేసిన వారిపై పీడి యాక్ట్ ప్రయోగించాలని భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావత్వం కాకుండా తెలంగాణ ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని మచ్చా రామలింగారెడ్డి అన్నారు తన 30 ఏళ్ల జర్నలిస్టు ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని ఇటువంటి దుర్మార్గమైన సంఘటన గతంలో ఎప్పుడూ చూడలేదని ఉద్యమ చరిత్రలో ఇటువంటి సంఘటన ఎప్పుడూ చూడలేదని ఇది ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని రాజకీయ పార్టీలు తమ తీరును మార్చుకోవాలని మచ్చా అన్నారు ప్రజాస్వామ్య దేశంలో నిజాన్ని నిర్భయంగా సమాజానికి చూపించే మీడియాను కట్టడి చేయాలని దుర్మార్గమైన ఆలోచనతో ఈలాంటి దాడులు రాజకీయ పార్టీలు భయభ్రాంతులకు గురిచేయడం మీడియా స్వేచ్ఛను కాలరాయాలని చూస్తే ప్రజలు ఇలాంటి వాళ్లను రాజకీయంగా భూస్థాపితం చేసే దానికి సిద్ధంగా ఉంటారని గుర్తుపెట్టుకోవాలి, ప్రతి విషయాన్ని నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళేది మీడియా, మీడియాపైన కార్యాలయాలపైన దాడి చేయడం క్షమించరాని నేరం ఈలాంటి వాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టి ప్రజాస్వామ్యాన్ని మీడియా స్వేచ్ఛను బతికించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు

## సంగారెడ్డి లో ఆదివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా టీజీఐసీసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని దళిత సంఘాల నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోపాజి అనంత కిషన్ కు దళిత సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభను ఆదివారం నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా టీజీఐసీసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి హాజరు కావాలని ఆ సంఘం నేతలు ఆహ్వాన పత్రిక అందజేశారు.

